క్లుప్తంగా

బ్యాంకు పథకాలపై కళాజాత

పలమనేరు: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సేవలపై కళాజాత బృందం స్థానిక బ్యాంకు వద్ద శుక్రవారం అవగాహన కల్పించింది. డీసీసీబీ, నాబార్డు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అందుబాటులోని రుణాలు, బీమా పథకాలు, సహకారబంధు తదితరాలపై కళాజాత బృందం పాటలు, డ్యాన్స్‌లతో ప్రజలకు వివరించారు. బ్రాంచ్ మేనేజర్ ఆశాబీ, సిబ్బంది పాల్గొన్నారు.

16న సంత హక్కులకు వేలం

సదుం: సదుం మేజర్ పంచాయతీ వనరుల వివిధ నిర్వహణలకు ఈనెల 16న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ వరప్రసాద్ శుక్రవారం తెలిపారు. వారపు, దినసరి సంత, జంతువధశాల, ప్రైవేటు బస్టాండు, పూల మార్కెట్టు నిర్వహణకు వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

పుంగనూరు: పలమనేరు సమీపంలో పది రోజుల కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పట్టణంలోని నానబాల వీధికి చెందిన ఫయాజ్ (46) శుక్రవారం మృతి చెందాడు. తమిళనాడులోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు.

పార్కింగ్ స్థలం కేటాయింపుపై హర్షం



పులిచెర్ల(కల్లూరు): పార్కింగ్ స్థలం కేటాయించడం, సమస్యలను పరిష్కరించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సీఐ ఆశీర్వాదం, ఎస్సై రవిప్రకాష్ రెడ్డిని ఆటో యూనియన్ నాయకులు సత్కరించారు. అలాగే జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్‌రెడ్డిని కూడా సన్మానించారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

గంగవరం: మండలంలోని సరమట్లపల్లి ప్రాథమిక పాఠశాలకు రూ. 2.50 లక్షలు విలువ చేసే ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆక్వరల్ కంపెనీ వితరణగా అందజేసింది. శుక్రవారం కంపెనీ మేనేజర్ లోకేష్ ప్లాంట్‌ను ప్రారంభించారు.

ఎంఈఓ బాధ్యతలు స్వీకరణ



చంద్రశేఖర్‌రెడ్డి

పుంగనూరు: మండల విద్యాశాఖాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గంగవరం నుంచి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న వెంకటరమణారెడ్డి దీర్ఘకాలిక సెలవులో వెళ్లారు. ఎస్టీయూ నాయకులు హరికిషోర్‌రెడ్డి, మోహన్, శ్రీధర్, బుడ్డన్న, శ్రీరాములురెడ్డి, నరేంద్ర, మంజునాథ్ ఎంఈవోను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

హాజరు శాతం పెంచాలి

పెద్దపంజాణి: అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లల హాజరు శాతం పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీఓ టీ.శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం మండలంలోని శంకర్రాయలపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కేంద్రంలో 22 మంది పిల్లలకు గాను 18 మందే ఉండడానికి గల కారణాలను కార్యకర్త జ్యోత్సను అడిగి తెలుసుకున్నారు. సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈఓపీఆర్డీ పవన్‌కుమార్, పీఎస్ సుజాత పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి

- రాష్ట్రాభివృద్ధికి పట్టభద్రులు సహకరించాలి
- పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ భరత్



రామకుప్పం : ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ భరత్



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో పార్టీ శ్రేణులతో కలసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. పట్టభద్రులను కలసి వైఎస్సార్ సీపీ బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి పేర్నేటి శ్యాంప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే పారిశ్రామిక హబ్‌గా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. తద్వార స్థానిక యువతతోపాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. నాడు–నేడు ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి పట్టభద్రులు సహకరించాలన్నారు. పేర్నేటి శ్యాంప్రసాద్ రెడ్డి గెలుపునకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, సర్పంచ్ రాజ్‌గోపాల్, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

గుడుపల్లె: వివిధ కారణాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందిన మునిరాజు, నవీన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి విడుదలైన రూ. 3 లక్షల 80 వేలను ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ శుక్రవారం అందించారు. కోటచెంబగిరి గ్రామానికి చెందిన మునిరాజుకు రూ.1.80 లక్షలు, గుడుపల్లె ఎస్సీ కాలనీకి చెందిన నవీన్‌కుమార్‌కు రూ.2 లక్షల చెక్కును అందించారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామకృష్ణ, సర్పంచ్‌లు రామమూర్తి, చెన్నరాయన్, నాయకులు వెంకటస్వామి, వెంకటాచలం పాల్గొన్నారు.

వనితా వాసవీ క్లబ్ దాతృత్వం



ప్రిన్సిపాల్‌కు ఫీజు చెల్లిస్తున్న సభ్యురాళ్లు

పలమనేరు: పట్టణానికి చెందిన వాసవీక్లబ్ ఆఫ్ వనిత నిర్వాహకులు ఓ పేద విద్యార్థినికి రూ. 8వేల కళాశాల ఫీజును శుక్రవారం చెల్లించారు. మున్సిపాలిటీలో దినసరి కార్మికుడి కుమార్తె స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. పేదరికం కారణంగా బాలిక కళాశాల ఫీజు చెల్లించడం కష్టంగా ఉందని తెలిసి వాసవీ క్లబ్ ఆఫ్ వనిత నిర్వాహకులు ఉషారాణి, దీపికా, సభ్యురాళ్లు కలిసి రూ.8 వేలను ప్రిన్సిపాల్ శ్రీవాణికి చెల్లించారు. వచ్చే ఏడాది ఫీజు కూడా చెల్లించనున్నట్లు వారు పేర్కొన్నారు.

సారా తయారీదారుడు అరెస్టు

సదుం: సారా తయారు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ మారుతి శుక్రవారం తెలిపారు. సదుం పంచాయతీ పరిధిలోని కొత్తపల్లెకు చెందిన మనోహర గొడ్లవారిపల్లె సమీపంలోని మామిడి తోటలో సారా తయారు చేస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈదాడిలో 400 లీటర్ల సారా ఊట ధ్వంసం చేసి, 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్టు ఆయన చెప్పారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు.

మామిడి రైతులు జాగ్రత్తలు పాటించాలి

పుంగనూరు: మామిడి తోటల్లో పూత, పిందె దశలో ఉన్న కారణంగా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని తెగుళ్లను నివారించాలని ఉద్యానవనశాఖాధికారి సంతోషిని తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మామిడి పంటకు తేనెమంచుపురుగు, బంకరోగం, హాపర్స్, తామర పురుగు, గొంగళి పురుగు తెగుళ్ల ఆశించే ప్రమాదం ఉందన్నారు. ఈ పురుగులు గుంపులు గుంపులుగా వచ్చి పిందెతో పాటు ఆకులు, పూతను చిగుర్లను నాశనం చేస్తాయని తెలిపారు. వీటిని నివారించేందుకు టోకెన్ చెస్ బఫ్ర్యాటిన్, ఓడిస్, టపూజ్ మందులను తగిన మోతాదులో నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఎలాంటి సమాచారం అవసరమైనా ఆర్‌బీకేలలో సంప్రదించవచ్చన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఉదయలక్ష్మి

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని ఎల్లంకివారిపల్లె హైస్కూల్లో జరుగుతున్న నాడు–నేడు పనులను సమగ్ర శిక్ష అసిస్టెంట్ కమ్యూనిటీ మానిటరింగ్ అధికారి ఉదయ లక్ష్మి శుక్రవారం పరిశీలించారు. పదో తరగతి ప్రీఫైనల్ పరీక్ష నిర్వహణ తీరును తనిఖీ చేశారు. ఎంఈఓ సిద్ధరామయ్య పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి వితరణ



చౌడేపల్లె: మండలంలోని మేకలచిన్నేపల్లె ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్ష సామగ్రి అందజేశారు. 9,10 విద్యార్థులకు పెన్నులు, అట్ట, జామెట్రీ బాక్స్, బోధన సామగ్రిని అందజేశారు.ఆమిని గుంటకు చెందిన విశ్రాంత ఎస్ఐ నరసింహులు జ్ఞాపకార్థం కుమారుడు, సీపీఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు రేగంటి యోగనంద వీటిని వితరణగా అందజేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



సన్మానం అందుకున్న మహిళలు



చౌడేపల్లెలో..

పలమనేరు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జెడ్పీటీసీ సభ్యురాలు మల్లిక సూచించారు. మండలంలోని సముద్రపల్లె మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ విద్యతోనే మహిళా సాధికారిత సాధ్యమన్నారు. చట్టాలపై అవగాహన ఉంటే ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొన వచ్చని సూచించారు. తాను ఓపెన్ స్కూల్ ద్వారా పదోతరగతి ఉత్తీర్ణత సాధించానని, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని తెలిపారు. అనంతరం ఎస్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి మహిళా చట్టాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానించారు. సర్పంచ్ తిరుమలేష్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రంగనాథం, సీడీపీవో మాధవీలత, వెల్ఫేర్ సెక్రటరీ మురళీనాథ్, హెచ్ఎం గురుమూర్తి, డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె: స్థానిక బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళాదినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ సాయిలీల మాట్లాడుతూ మహిళలు దేశానికి పట్టుకొమ్మలన్నారు. పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, వైద్యాధికారి విజయ్‌చంద్ర, హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ, ఆరోగ్యసిబ్బంది, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

చౌడేపల్లె: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. సీడీపీఓ సరళాదేవి మాట్లాడుతూ అన్నిరంగాల్లో స్త్రీలు రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సమాజంలో మహిళలే కీలకమన్నారు. విద్యతో సాధికారత సాధించవచ్చని తెలిపారు. ఎంఈఓ కేశవరెడ్డి, సూపర్‌వైజర్‌లు సులోచన, సుభాషిణి,పార్వతమ్మ పాల్గొన్నారు.

సావిత్రిబాయ్ పూలేకు నివాళి

పుంగనూరు: పట్టణంలోని బీసీ సంఘాల నాయకులు శుక్రవారం సావిత్రిబాయ్‌పూలే వర్ధంతిని నిర్వహించారు. పూలే, సావిత్రిబాయ్‌పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగుల అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలను కొనియాడారు. అద్దాల నాగరాజ, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి



సచివాలయ సేవలపై ఆరా తీస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

పలమనేరు: సచివాలయ సిబ్బంది సమస్యల అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ బాధ్యతగా పనిచేయాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండలంలోని పెంగరగుంట సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సచివాలయ ఉద్యోగుల సేవలు అందుబాటులో ఉన్నాయా.. ఏదేని సమస్యలున్నాయా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పలుశాఖల సిబ్బందిని పిలిచి సేవలపై ఆరాతీసి సంతృప్తిని వ్యక్తం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ రాజారెడ్డి, టి.వడ్డూరు సర్పంచ్ మునస్వామి, మాజీ సర్పంచ్ కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

శాంతిపురం: వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన 7 మోటార్ సైకిళ్లు, ఒక కారును శనివారం స్టేషన్ ఆవరణలో వేలం వేస్తున్నట్టు రాళ్లబూదుగూరు ఎస్ఐ మునస్వామి తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే వేలంలో పాల్గొనదలచిన వారు ఆధార్, పాన్ కార్డులతో ముందుగా రూ. 5 వేలు డిపాజిట్ చెల్లించాలని చెప్పారు.

రామకుప్పంలో..

రామకుప్పం: ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన ఆరు ద్విచక్ర వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. ఆసక్తి గల వారు ధరావత్తు రూ.5 వేలు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

గంగవరం: గంగవరం, పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం అక్రమ రవాణా కేసుల్లో సీజ్ చేసి 11 వాహనాలను శనివారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గంగవరం స్టేషన్ ఆవరణలో ఉదయం 10.30 గంటలకు వేలం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

చిరుధాన్యాల సాగును ప్రోత్సహిద్దాం



సూచనలిస్తున్న ఏడీఏ శివకుమార్

చౌడేపల్లె: చిరు ధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని ఏడీఏ శివకుమార్ సూచించారు. శుక్రవారం రైతు భరోసా కేంద్రంలో సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుతోపాటు బిందు సేద్యంపై రైతులను ఆకర్షితులను చేయాలన్నారు. ఎరువులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నానో యూరియా వాడేలా అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందేలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఏఓ జ్యోతమ్మ పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న కారు : ఇద్దరికి తీవ్ర గాయాలు

గంగవరం: మండలంలోని గోశాల వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం ముందు వెళ్తున్న ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడగా, కారులో ప్రయాణిస్తున్న వారు స్వల్పంగా గాయపడ్డారు. మండలంలోని పెద్దినేపల్లెకు చెందిన వెంకటమ్మ(49) సిమెంట్ బస్తాలను పలమనేరు నుంచి ఆటోలో వేసుకుని గ్రామానికి వెళ్తోంది. మార్గ మధ్యంలో గోశాల ఎదురుగా వెనుక వస్తున్న కారు ఆటోను ఢీకొంది. కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఆటో డ్రైవర్, వెంకటమ్మకు తీవ్ర గాయాలు కాగా, కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను చికిత్స కోసం పలమనేరు ఆస్పత్రికి తరలించారు. హైవే పోలీసులు విచారిస్తున్నారు.

ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ



పలమనేరు: మండలంలోని పాఠశాలల హెచ్ఎంలకు శుక్రవారం ఆల్‌బెండజోల్ మాత్రలను ఆరోగ్య విస్తరణాధికారి జయశంకర్ పంపిణీ చేశారు. ఈనెల 14న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుంచి 19 ఏళ్ల వారికి వీటిని పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. మండల ఆరోగ్యాధికారులు అనోకి, ప్రశాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

14న నులి పురుగుల నివారణ దినోత్సవం

సదుం: ఈనెల 14న నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెరుకువారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి గిరీషా తెలిపారు. కార్యక్రమ నిర్వహణపై వైద్య, విద్యా సిబ్బందితో శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాల్లో 2532 మంది విద్యార్థులను గుర్తించామని, ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఎంపీడీఓ వరప్రసాద్, ఎంఈఓ శ్రీరాములు, హెల్త్ సూపర్‌వైజర్లు ఉదయభాస్కర్, నీలకంఠ పాల్గొన్నారు.

రొంపిచెర్ల: ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఆయా హెచ్ఎంలకు పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ ఆధ్వర్యంలో ఆల్‌బెండజోల్ మాత్రలను ఎంపీడీవో రాజేంద్ర శుక్రవారం పంపిణీ చేశారు. మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సీహెచ్‌వో కాంతమ్మ, సూపర్‌వైజర్ పంకజ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకుప్పం: మండలంలోని రామకుప్పం, విజలాపురం, వీర్నమల పీహెచ్‌సీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధాకృష్ణ ఆల్‌బెండజోల్ మాత్రలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం నేషనల్ డీవార్మింగ్ డే సందర్భంగా విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. వైద్యాధికారులు అల్తాఫ్ హుస్సేన్, శశిధర్, లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పం: మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు సరఫరా చేసేందుకు ఆల్‌బెండజోల్ మాత్రలను ఎంపీడీఓకు వైద్య సిబ్బంది అందజేశారు. ఎంఈఓ మహబూబ్ బాషా, వైద్యాధికారి సుభాష్ పాల్గొన్నారు.

పెద్దపంజాణి: నిడిగుంట ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులకు నులిపురుగుల నివారణ మాత్రలను ఎంఈఓ హేమలత పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఈనెల 14న మాత్రలు అందజేస్తారని పేర్కొన్నారు. సీఆర్పీలు రఘు, రమేష్, ఆశా,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

చౌడేపల్లె: మండలంలోని పుదిపట్ల ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 12వ తేదీ ఉదయం 8 నుంచి 3 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు టీకేఆర్ గ్రూప్ చైర్మన్ టి. శరణ్‌కుమార్‌రెడ్డి, కాటిపేరి ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతమ్మ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పీఈఎస్ మల్టీ సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి ప్రముఖ వైద్య నిపుణులు శిబిరంలో సేవలు అందిస్తారని పేర్కొన్నారు. గుండె వ్యాధి, నరాలు, యురాలజీ, జనరల్ మెడిసిన్, పీడీయాట్రిక్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, ఈఎన్‌టీ, గైన కాలజీ, సైక్రియాట్రి, డెర్మటాలజీ వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు అందిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రీడలతో మానసికోల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి

బైరెడ్డిపల్లె: యువత క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికోల్లాసంతోపాటు ఐకమత్యం పెంపొందుతుందని రాజంపేట ఎన్నికల పరిశీలకులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి పేర్కొన్నారు. గంగజాతర సందర్భంగా బైరెడ్డిపల్లెలో శుక్రవారం మూడు రోజుల వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 27 టీమ్‌లు పాల్గొన్నాయి. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, సర్పంచ్ కృష్ణారెడ్డి, పూర్వ విద్యార్థులు శ్రీహరిరెడ్డి, విశ్వమోహన్, చంద్రశేఖర్, తబ్రాజ్‌బాష, నౌషాద్, ఇర్షాద్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

శాంతిపురం: మండల కేంద్రంలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని రెస్కో అధికారులు తెలిపారు. రాళ్లబూదుగూరు, శివరామపురం, శాంతిపురం ఫీడర్లలో నిర్వహణ పనుల కారణంగా ఆయా ఫీడర్ల పరిధిలోని 7 సబ్ స్టేషన్లలో సరఫరా ఉండదన్నారు. శాంతిపురం, వెంకటేపల్లి(శెట్టిబళ్లి), రాళ్లబూదుగూరు, దండికుప్పం, శివరామపురం, రామకుప్పం మండలంలోని గాంధీనగరం, ఆరిమానిపెంట సబ్‌స్టేషన్ల పరిధిలో ఈ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్, ఎండీ సుబ్రమణ్యం, ఏడీఈ హిమ్మత్‌సాగర్ కోరారు.

అభివృద్ధిని ఆదరించండి





బైరెడ్డిపల్లె: ప్రచారంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, పలమనేరులో ఇంటింటి ప్రచారం





102 సోమల : ఇరామిరెడ్డిగారిపల్లెలో ప్రచారం, సదుం: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



పుంగనూరు పట్టణంలో ప్రచారం



సోమల : పాదలగుంటపల్లెలో..



గంగవరం : వైఎస్సార్ సీపీ నేతల ప్రచారం



రొంపిచెర్లలో..

బైరెడ్డిపల్లె: రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన మద్దతు అభ్యర్థులకు ఓటు వేసి మెజారిటీ గెలిపించాలని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, వైఎస్సార్‌సీపీ కార్యదర్శి బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. బైరెడ్డిపల్లె మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు కరపత్రాలను పంపిణీ చేసి అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కృష్ణారెడ్డి, వెంకటేష్, బాలకృష్ణగౌడు, సచివాలయ కన్వీనర్ కార్తీక్, సోషియల్ మీడియా కన్వీనర్లు అమరనాథ్, పీరూసాబ్ తదితరులు పాల్గొన్నారు.

పేర్నాటిని గెలిపించండి

పలమనేరు: ఈనెల 13న జరుగనున్న తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డిని గెలిపించాలని పట్టణంలోని ఆయా వార్డు కౌన్సిలర్లు, నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ మాజీ కన్వీనర్ మండీసుధా, మున్సిపల్ వైస్ చైర్మెన్ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు శ్యామ్‌సుందర్‌రాజు, కుమార్, హేమంత్, నరేష్ పాల్గొన్నారు.

పుంగనూరులో ముమ్మర ప్రచారం

పుంగనూరు: వైఎస్సార్‌సీపీ మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలో శుక్రవారం ముమ్మర ప్రచారం చేశారు. కొత్తపేటలో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా ఆధ్వర్యంలో, రాయలసీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్ ఆధ్వర్యంలో రహమత్‌నగర్‌లో ఓటర్లను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. నానబాల వీధి, చర్చివీధుల్లో కౌన్సిలర్ అర్షద్‌అలి, ఆర్టీసీ మజ్దూర్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, మక్కాకమిటీ డైరెక్టర్ ఖాదర్ ప్రచారం నిర్వహించారు. కొత్తయిండ్లలో కౌన్సిలర్ మమత, వైఎస్సార్‌సీపీ నాయకుడు లక్ష్మణ్‌రాజు ప్రచారం చేశారు. ఎన్ఎస్‌పేటలో కౌన్సిలర్ నూర్జహాన్, నాయకుడు సలామత్ ప్రచారాలు నిర్వహించారు. ఈ ప్రచారాల్లో నాయకులు తుంగాబాబు, మహబూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

సోమల మండలంలో..

సోమల: పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నేతలు పలు పంచాయతీలలో ప్రచారం చేశారు. పాదలగుంటపల్లెలో ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణంరెడ్డి, పంచాయతీ ఇన్చార్జ్ డిశెంబర్ రావు, సర్పంచ్ జయరాం, 81 చిన్న ఉప్పరపల్లెలో సాంబశియ్య, వాటర్‌షెడ్ చైర్మన్ పుష్పావతి, ఇరికిపెంటలో వైఎస్సార్‌సీపీ నేత నాగేశ్వరరావు, వేముల హరినాథ్, సరస్వతమ్మ, సర్పంచ్ రెడ్డప్ప, తమ్మినాయనిపల్లెలో ఎంపీపీ ఈశ్వరయ్య, సర్పంచ్ సురేంద్రరెడ్డి, నెల్లిమందలో వైస్ ఎంపీపీ సయ్యద్‌బాషా, పెద్ద ఉప్పరపల్లెలో పార్టీ మండల కన్వీనర్ గంగాధరం, మస్తాన్‌వలీ, వల్లిగట్ల, కామిరెడ్డిగారిపల్లెలో పార్టీ జిల్లా కార్యదర్శి శీలం భాస్కర్, సర్పంచ్‌లు సా జన్య, శ్రీదేవి, కందూరులో సర్పంచ్ బాషా మసూద్, నంజంపేటలో మాజీ ఎంపీపీ ఝాన్సీలక్ష్మి కరపత్రాలను అందజేసి ప్రచారం నిర్వహించారు.

శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపిద్దాం

పులిచెర్ల(కల్లూరు): ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్యాంప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ డి. సురేంద్రనాథరెడ్డి కోరారు. మండలంలోని 102. ఇరామిరెడ్డిగారిపల్లె, ఎర్రపాపిరెడ్డిగారిపల్లెల్లో శ్యాంప్రసాద్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ శుక్రవారం నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఎంపీ మిథున్‌రెడ్డి పీఏ బాల కృష్ణ రాజు, మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, రామ్మూర్తి, రవి తదితరులు పాల్గొన్నారు.

సదుంలో

సదుం: జాంద్రపేట, జోగివారిపల్లె పంచాయతీల పరిధిలో శ్యాంప్రసాద్‌రెడ్డికి మద్దతుగా వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం చేశారు. సర్పంచ్‌లు ఉషారాణి, అనితాకుమారి, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, సచివాలయాల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, ఇర్ఫాన్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారాలు

గంగవరం: మండలంలోని అన్ని పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు పేర్నేటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేసి వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, ఎంపీపీ వెంకటరమణ, వైస్ ఎంపీపీ ఉమాపట్టాభి, జెడ్పీ టీసీ సభ్యురాలు పార్వతి చంద్రప్ప, నాయకులు శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి శ్యాం ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీంబాషా కోరారు. శుక్రవారం రొంపిచెర్లలో ఆయన ప్రచారం నిర్వహించారు. నాయకులు మంజూర్, గురు, ఖాదర్‌బాషా, అబూబకర్, జాకీర్ , శ్యామూల్ పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ రామమూర్తి, సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ అభ్యర్థించారు. శుక్రవారం గడ్డంవారిపల్లె, శేట్టిపేట, చారాల పంచాయతీల్లో పట్టభద్రులను కలిసి ఓటు వేయాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాములు, సర్పంచ్‌లు భాగ్యవతి, విజయకుమారి, ఓబుల్ రెడ్డి,నేతలు శంకరప్ప, రవి, గోవిందు పాల్గొన్నారు.